



పిహెచ్‌సిలో గిరిజన మహిళకు కాన్పు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిరిజన మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చిన వైన మిది. మండలంలోని వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేద్రంలో వరకువిపూడి గ్రా మానికి చెందిన ఇండ్ల శీనమ్మ అనే గిరిజన మహిళ పం డంటి బిడ్డకు జన్మనిచ్చింది. పురిటి నొప్పులతో బాధప డుతున్న ఆమె స్థానిక ఎఎన్‌ఎంలు కాన్పు కోసం వ రిగొం పిహెచ్‌సిలో చేర్చారు. మెడికల్ ఆ ఫీసర్ డాక్టర్ రాధిక ఆ మహిళకు కా న్పు చేశారు. గిరిజన మహిళకు సు ఖ ప్రసవం కావడంతో కుటుంబ స భ్యులు హర్షం వ్య క్తం చేశారు. డాక్టర్ రాధికకు కతజ్ఞతలు తెలిపారు. వైద్యాధికారి రాధిక మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ కాన్పులకు ప్రాధాన్య త ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కూడా లభిస్తుంద ని తెలిపారు. గిరిజన మ హి ళకు కాన్పు చేసిన వైద్య సిబ్బందిని స్థానిక టిడిపి నా యకులు కర్పూర పు శ్రీనివాసులు రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు అనూష, మాధురి, ఎఫ్ఎన్ఓ గాయత్రి, సూపర్వైజర్ కష్ణయ్య, ఫార్మసిస్ట్ ఇస్మాయిల్, ఆ శా వర్కర్లు ప్రసన్న, ఏఎన్‌ఎం పోల మ్మ పాల్గొన్నారు.



స్వర్ణాల చెరువు మెరిసింది..!

- ◆రొట్టెల పండగకు తొలిరోజు భక్తుల రద్దీ
- ◆ లక్ష మందికి పైగా హాజరైన భక్తులు
- ◆40 వేల మందికి ఉచిత అన్నదానం
- ◆ఎస్‌పి, జెసి పరిశీలన



స్వర్ణాల చెరువులో తొలి రోజు పోటెత్తిన జనం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు స్వర్ణాల చెరువు జనంతో మెరిసింది. ఐదురోజులపాటు జరిగే రొట్టెల పండుగ బుధవారం తొలిరోజు లాంఛనంగా ప్రారంభ మైయింది. నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వర్ణాల చెరువు ప్రారంతం జనంతో కిక్కిరిసింది. తొలి రోజు సుమారు లక్ష మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కష్ణ కాంత్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులం దరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. గురువారం రాష్ట్ర మైనార్టీశాఖ మంత్రి ఫరూఖ్ అబ్దుల్లా, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ దర్గాను సందర్శం చనున్నారు. అందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు రోజుల్లో ప్రముఖులు హజరుకానున్నట్లు సమాచారం. అవకాశాన్న బట్టి సిఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశాలున్నాయి. పర్యటన ఇంకా అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్దులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. ఎస్‌పి కృష్ణాకాంత్, జెసి సేతు మాధవన్, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శు భ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశు భ్రతతో కళకళలా డుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య తెలిపారు. స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు. రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు. స్వర్ణాల చెరువులో స్నానాలు చేసిన భక్తులు , తమ కోర్కెలు తీరుతాయని విశ్వాసంతో రొట్టెలు పట్టుకున్నారు. జిల్లాతోపాటు, కడప, కర్నూలు, అనంతపురం తోపాటు తెలంగాణా, తమిళనాడు, కర్నాటక , ఆస్ట్రేలియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.



శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్న ఎస్‌పి కృష్ణాకాంత్

పోర్టు కార్మికులపై దాడి అమానుషం

దాడి చేసినవారిని అరెస్టు చేయాలి -సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతన్న సిఐటియు నేతలు

కృష్ణపట్నం పోర్టులో ఈ నెల 15న కార్మికులపై దాడి చేయడం అమానుష చర్య అని, ఈ ఘటనపై ఇప్పటి వరకూ కేసు నమోదు చేయకపోవడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లసమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కె. అజయ్‌కుమార్ మాట్లా డుతూ కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ప్రోత్సాహంతో కార్మికుల పేరుతో ఉన్న కొంత మంది ఆకతాయిలు ఈ నెల 15న 8, 9.30 గంటల మద్య సమయంలో ఓల్వా డ్రైవర్లు వీరబాబు, సూర్యనారాయణపై దాడికి పాల్పడ్డారన్నారు. కృష్ణపట్నం పోర్టు యాజ మాన్యం నవయుగ కంపెనీ నుంచి ఆదాని చేతిలోకి వచ్చినాక కార్మికుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ఈ సమస్యపై సిఐటియు గడిచిన నాలుగేళ్ల నుంచి ఆందోళనలు చేస్తున్నామని, అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఫలితం శూన్యమన్నారు. పోర్టు ఆదాని చేతికి వచ్చిన నాటి నుంచి కార్మికులపై పని భారం ఎక్కువ కావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అందుకు కారణం 8 గంటలు పనిచేయాల్సిన కార్మికులు 12 నుంచి 15 గంటలు పనిచేయడమేనన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం ప్రశ్నించిన సమయంలో యాజమాన్యం కొంత మంది ఆకతాయిలను ప్రోత్సహించి భౌతిక దాడులకు ఉసిగొల్పుతుర,ని, ఇటువంటి చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నారు. దాడిలో ఇద్దరు కార్మికులు గాయపడి వైద్యశాలల్లో చికిత్సలు పొందుతుంటే పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయకుండా మీనమేషాలు లెక్కబెడుతున్నారన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి పోలీసులు దాడికి పాల్పడిన వారిని 24 గంటల్లోగా అరెస్టు చేయాలన్నారు. లేని పక్షంలో జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలను కలుపుకోని ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ పోర్టులో పనిచేస్తున్న కార్మికులపై జరిగిన దాడిని పరిశీలిస్తే కృష్ణపట్నం పోర్టు దేశంలో ఉందా.. లేక మరేదైన ఖండంలో ఉందా అన్న అనుమానం కలుగుతుందన్నారు. పోర్టులో పనిచేసే కార్మికులు తమకు పనిభారం ఎక్కువైందని, ఆ భారాన్ని తగ్గించాలని, కనీస వేతనం అందజేయాలని యాజమాన్యాన్ని అడిగితే దాడులు చేయించడం దారుణమన్నారు. పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు అమలు చేయాలని యాజమాన్యాన్ని ప్రశ్నించకుండా భయాందోళనలకు గురి చేసేందుకు ఇటువంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి కె.పెంచలనర్సయ్య, జిల్లా కమిటీ నాయకులు గడ్డం అంకయ్య ఉన్నారు.

నేటి నుంచి కుష్టు వ్యాధి నివారణకు సర్వే

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో నేటి నుంచి ఆగష్టు 2 వ తేది వరకు 'కుష్టు వ్యాధి' పై సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటి సర్వే చేసి కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందజేయాలని కోరారు. అనంతరం అడిషినల్ డిఎంహెచ్ఓ ఎస్‌కె ఖాదర్‌వలి మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన కుష్టువ్యాధిగ్రస్తులకు సత్వర వైద్య చికిత్సలు అందజేసి లెప్రసీ రహిత సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. సత్వర చికిత్సలు తీసుకోవడం ద్వారా అంగవైకల్యాన్ని జయించవచ్చున్నారు. అనుమానిత కేసులను గుర్తించి సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు.

కసుమూరు దర్గాకు పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి - వెంకటాచలం :దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వాలి దర్గా కు బుధవారం భక్తులు పోటెత్తారు. దీంతో కసుమూరు గ్రామంలో భక్తుల తాకిడి నెలకొంది. వెంకటాచలం నుంచి కసుమూరు వెళ్లే మార్గంలో బస్సులు, కార్లు,వ్యాన్లు, పలు రకాల వాహనాలు బారులు తీరాయి. గతంలో పోలిస్తే ఈ ఏడాది భక్తులు రద్దీ కొంత పెరిగింది. భద్రత దృష్ట్యా దర్గా ప్రధాన మార్గంలో పోలీస్ శాఖా వారు పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



19న పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎం.గౌస్, ఎస్.వి.పి.ఎన్ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మెడికోవర్ వైద్యశాలకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టరు ఎం.జయరామ్ గుండె సంబంధిత వ్యాధులు, నివారణ, సిపిఆర్ విధానంపై అవగాహన కల్పిస్తారన్నారు.

ఫోర్జరీ కుంభకోణంపై విచారణ జాప్యం

ప్రజాశక్తి-నెల్లూరు : కార్పొరేషన్‌లో కమిషనర్‌లో హోదాలో ఉన్న ఒక ఐఎఎస్ అధికారి సంతకాన్ని కొందరు వ్యక్తులు ఫోర్జరీ చేసి కోట్లాధి రూపాయల కుంభకోణానికి సూత్ర,పాత్రదారులైతే వారిపై ఇప్పటి వరకు పోలీసు కేసు నమోదు కాకపోవడానికి గల కారణాలు ఏమిటో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు తెలియజేయాలని ప్రముఖ న్యాయవాధి, సామాజిక కార్యకర్తల కాకు మురళీరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోర్జరీ కుంభకోణంపై కమిషనర్ వికాస్ మర్మత్ నేరుగా ఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేసి ఒకటిన్నర నెల గడిచినా ఫోర్జరీ కేసులో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయకపోవడం దురదష్టకరమని న్యాయవాది కాకు మురళి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య పౌరులు ఫిర్యాదుచేస్తేనే ఎఫ్.ఐ.ఆర్.ను నమోదుచేసే ఈ రోజుల్లో, సాక్షాత్తు ఒక న్యాయవాది ఫిర్యాదుపై కమీషనర్ విచారణ జరిపి, చర్యలు తీసుకోమని యన్.పి.కి లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేసినా ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయకపోవడం దేనికి సంకేతమని అయన ప్రశ్నించారు.

ఎంఎల్‌ఏ 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకమండలి నూతన అధ్యక్షులుగా కోట నరసింహం ఎన్నికైన సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావు బుధవారం నరసింహం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం అభివద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, కోట నరసింహం, ఆర్యవైశ్య ప్రముఖులు ఎంఎల్‌ఎను సన్మానించారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎను సన్మానిస్తున్న దృశ్యం

యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి-నెల్లూరు

బారాషాహిద్ దర్గా వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ చెప్పారు. బుధవారం స్థానిక బారా షాహిద్ వద్ద రొట్టెల పండుగ సందర్భంగా జాయింట్ కలెక్టర్ స్నానాల ఘాట్ లను ,టాయిలెట్స్, పోలీసు కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బారా షాహిద్ దర్గా వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేయాలని ఆయనఅధికారులకు సూచించారు. దర్గా ప్రాంగణంలో పరి సరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ శర్మద, సుపరిండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

రొట్టెల పండుగ నేపథ్యంలో బారాషాహీద్ దర్గా నందు ఏర్పాటు చేసిన తాత్కాలిక కమాండ్ కంట్రోల్ రూమ్ ను, దర్గా చుట్టుపక్కల ప్రదేశాలు, బందోబస్తు ఏర్పాట్లను ఎస్‌పి జి.కృష్ణకాంత్ పరిశీలించారు. బుధవారం ఆయన స్వర్ణాల చెరువు సమీపంలో ఉన్న బారాషాహిద్ దర్గాను ఆయన సందర్శించారు.రొట్టెల పండుగ సందర్భంగా మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక మహిళ కానిస్టేబుల్స్ తో బందోబస్త్ ఏర్పాటు చేయడంతోపాటు యాత్రికుల రద్దీలో మహిళలకు ఇబ్బంది లేకుండా ఆకతాయిలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.

ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా మధుసూదన్‌రావు

ప్రజాశక్తి -నెల్లూరు

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) రాష్ట్ర అధ్యక్షులుగా జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ దూర్తాటి మధుసూదన్ రావును నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి ఆయనకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఐ ఎన్ టి యూ సి బలోపేతానికి ఆయన చేసిన కషి ఫలితంగా రెండోసారి కూడా ఆయనకు అవకాశం కల్పించారు. 30 సంవత్సరాలు జర్నలిస్టుగా వివిధ చానల్స్, పత్రికల్లో పనిచేశారు. ప్రస్తుతం జాతీయ ఇంగ్లీషు పత్రిక పయనీర్ జర్నలిస్టుగా ఆయన కొనసాగుతున్నారు. గతంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శిగా క్రియాశీలకంగా పనిచేశారు. నాలుగేళ్ల ఫిలిం ఛాంబర్ సభ్యుడుగా ఆయన పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మూడు ధఫాలు పనిచేశారు. . రాష్ట్ర జాతీయ స్థాయి నేతలతో పరిచయాలు కారణంగా గతంలో సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఐఎన్ టియూసీ రాష్ట్ర అధ్యక్షుడుగా రెండోసారి ఎంపికైన డి. మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐఎన్ యూసీని మరింత బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్మికవర్గ ప్రయో జనాల కోసం, కాంగ్రెస్‌పార్టీ అదికారంలోకి రాడానికి, రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కావడానికి తన వంతు కృషిచేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే కార్మికులకు ప్రయోజనం జరుగుతుందని ఆయన తెలిపారు. త్వరంలో కార్మికులతో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.



మధుసూదన్‌రావు

కారంచేడు అమరులకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కారంచేడు అమరవీరుల సంస్మరణ సందర్భంగా కందుకూరు అంబేద్కర్ కూడలిలో జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ,ఏపిడి అసోసియేషన్, దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం జరిగింది. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అగ్రకుల దురంకారానికి వ్యతిరేకంగా నిలబడి తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన దళిత మృతవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పలువురు సందేశం ఇచ్చారు. న్యాయవాది, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన దళిత, బహుజన రాజ్యాధికార స్థాపన జరిగితేనే కులతత్వం,మతతత్వం, అమానుషత్వం అంతమవుతుందని తెలిపారు. సామాజిక ఉద్యమ నేత గేరా చిరంజీవి, . ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసకులు గాంఢ్ల హరి ప్రసాద్ మాట్లాడారు. ఇంకా ఏపిడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. పంది వెంకట గిరిబాబు, మిడసల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల

'ప్రకాశం'లో నూరు శాతం ప్రవేశాలు

పజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ (అటానమస్) ఈ ఏడాది ప్రవేశాలలో విజయ దుందుభి మోగించిందని, సివిల్, మెకానికల్ బ్రాంచీలు మినహా అన్ని బ్రాంచీలు 100శాతం కౌన్సిలింగ్ సీట్ల భర్తీ అయ్యాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం తెలిపారు. మేనేజ్మెంట్ సీట్లు పది రోజుల కిందటే నూరుశాతం భర్తీ అయినట్లు ఆయన వెల్లడించారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ పై మరోసారి విశ్వాసంతో తమ కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు రామయ్య కతజ్ఞతలు తెలిపారు. "ఒక చేత డిగ్రీ – మరో చేత ఉద్యోగ పత్రం" హామీని నిలబెట్టుకొని భవిష్యత్తు తరాల పిల్లలను కూడా తమ కాలేజీలో చేర్చేలా వారి బిడ్డలను తీర్చిదిద్దామన్నారు. కంప్యూటర్ సైన్స్ (సిఎస్ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఇసిఇ) బ్రాంచీలకు దీటుగా ఇతర బ్రాంచీల విద్యార్థులకు కూడా మంచి ఉపాధితో ప్రోత్సహిస్తామన్నారు.

పోర్టు కార్మికులపై దాడి హేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఆదాని కష్ణపట్నం పోర్టు యాజమాన్యం అన్యాయమైన కార్మిక విధానాలను అవలంభిస్తోందని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబో యిన రాజా విమ ర్శించారు. కష్ణపట్నం పోర్టులో కార్మికులపై జరిగిన దాడికి నిరసనగా మండలంలోని నరుకూరు సెంటర్లో బుధవారం నిరసన జరిగింది. సిఐటియు నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్య దర్శులు నాసిన పరశు రామయ్య, ఎ. గోపిల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జరిగింది. రాజా మాట్లాడుతూ కష్ణపట్నం పోర్టులో కార్మికులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పనిభారంమోయలేమన్న కార్మికులపై అదాని కష్ణపట్నం పోర్టు యాజమాన్యం దాడులు చేయిస్తుందని రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్ర మాలను ప్రశ్నిస్తే దాడులు చేయించ డం ఎంతవర కు సబబని ఆయన యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు ఆటో యూనియన్ నా యకులు పచ్చా చిన్నారావు, కుమా రి వెంకట శేషయ్యా, ఎల్లి గోపి, రమ ణయ్య బాబు వెంకయ్య, రవి ఇలి యాస్ రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు తుల సమ్మ,పోలమ్మ, జయమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజా

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది గురువారం జరిగింది. ఈ సమావేశానికి డి రామ్మూర్తి అధ్యక్ష వహించారు సిపిఎం పట్టణ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయల ధరలు అధికంగా పెరుగుతున్నా యన్నారు. వాటిని నియంత్రించాలని కోరారు అలాగే 14 రకాల నిత్యవసర వస్తువులు రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు . సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ టి వెంకట్రావు ఎస్ పవన్ ఎం పద్మ ఎస్.కె మల్లిక పాల్గొన్నారుఫోటో వుంది

మంత్రి 'ఆనం' 3 రోజులు పర్యటన ఖరారు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ నెల 18,19,20 తేదీలలో జిల్లాలో పలు కార్య క్రమాలలో పాల్గొంటారు. గురువారం ఉదయం స్థానిక కార్యక్రమాలకు హాజరౌతారు. సాయంత్రం 6 గంటలకు నగరంలోని బారా షహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ లో పాల్గొని, దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొం టారన్నారు. ఈనెల 19న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి .నారాయణతో కలిసి స్థానిక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. సాయంత్రం బారాషహీద్ దర్గాను సందర్శిస్తారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు సోమశిల జలాశయాన్ని సందర్శించి ఆఫ్రాన్ పనులను మంత్రి ఆనం పరిశీలిస్తారు.

'టిఆర్‌ఆర్'కు అటానమస్ హోదా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూజిసి (యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్) 2024-25 విద్యా సంవత్సరం నుంచి అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా కల్పించింది. ఈ అటానమస్ హోదా 10 ఏళ్లపాటు అమలులో ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ తెలిపారు. ఆటానమస్ హోదా రావడం వల్ల కళాశాల మరింత అభివద్ధి చెందడంతో పాటు విద్యార్థుల యొక్క జ్ఞానాన్ని , ఉపాధి కల్పన నైపుణ్యాల్ని మరింతగా పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు తామే ఫైనల్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ చెప్పారు. అనేక నూతన కోర్సులను ప్రవేశపెట్టి వారిని నూతన సమాజ అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దవచ్చునని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలోనే రాష్ట్రంలోనే అత్యధిక సిజిపిఏ (సిజిపిఎ)3.44 స్కోరు తో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించటం, అటానమస్ హోదా సాధించటం కళాశాల యొక్క ప్రతిభా పాటవాలకి ఒక గీటురాయని ఆయన తెలిపారు. కళాశాల అభివద్ధికి ఎంతో సహకరించిన పూర్వ విద్యార్థులకు, దాతలకు అందరికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు ఎంతో సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఆధునిక అపరేషన్ థియేటర్లు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ముప్పారోశయ్య హాస్పిటల్‌లో అత్యాధునిక ల్యామ్ వార్ ఆపరేషన్ థియేటర్, డిజిటల్ ఎక్సరేమిషన్‌ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ప్రారం భించారు. అంతకుముందు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ముప్పా పేరయ్య ,డాక్టర్ శైలజ దంపతులు ఎమ్మెల్యేకి ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు దామా మలేశ్వరరావు,గుర్రం మాల్యాద్రి,వడ్లమూడి సురేష్,ముచ్చు శ్రీను పాల్గొన్నారు.



ఆరేషన్ థియేటర్‌ను ప్రారంభిస్తున్న 'ఇంటూరి'



ఎంయల్ఎకి స్వాగతం పలుకుతున్న డాక్టర్ పేరయ్య

భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులో సర్వేనెంబర్ 875-2 లోని య 0.48 సెంట్లు కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని, భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు,కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎఐటీయూసీ రాష్ట్ర నాయకులు సోనా రాజు పాల్గొన్నారు.

సన్మాన సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈనెల 19 శుక్రవారం సాయంత్రం 6.00గంటలకు పామూరు రోడ్డు లోని శ్రీ వెంగమాంబ ఫంక్షన్‌లిహాల్ లో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ముందుగా సాయంత్రం 3.00 గంటలకు ర్యాలీ పట్టణంలోని చర్చి సెంటర్ దగ్గర ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలు మాల వేసి ప్రారంభించి అక్కడినుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి, స్వర్గీయ డాక్టర్. నందమూరి తారకరామారావు విగ్రహలకు పూల మాలలు అలంకరించి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఎస్‌సి సెల్ నాయకులు చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే,పులి నాగరాజు,లింగాబత్తిన మాల్యాద్రి రెబ్బవరపు మాల్యాద్రి,బద్దిపూడి శిఖామణి,మట్టిగుంట శ్రీనివాసరావు ,నత్త తిరుమలరావు,మనకే మాల్యాద్రి,దువ్వూరి రమేష్ బాబు,కరేటి ప్రభాకర్, బద్దిపూడి సంజీవరావు, మెండా లెనిన్ బాబు ఉన్నారు.



మాట్లాడుతున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు


పగలు కూలీలతో మట్టి తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

సెలవు దినాల్లో అక్రమాలు

- రూటు మార్చిన రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా
- రాత్రి వేళలో జెసిబి, పగటిపూట కూలీలు

ప్రజాశక్తి-ఉదయగిరి



అధికారుల నిర్లక్ష్య వైఖరి, పర్యవేక్షణ లోపంతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు చెలరేగిపోతున్నారు. జల వనరుల శాఖ అధికారుల అనుమతులు లేకుండా జెసిబి సహాయంతో పదుల సంఖ్యల ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఉదయగిరిలో మట్టి మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లేని రోజున అదునుగా చూసుకొని పెద్ద చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలించుకుంటూ వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదే విధంగా పెద్ద చెరువు, చిన్న చెరువులలో పెద్దపెద్దగా గోతులు ఏర్పడి మూగజీవాలు బురదలో కూరుకుపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళలో జెసిబి సహాయంతో మట్టి కుప్పలు పోసి ఉదయం కూలీలతో ట్రాక్టర్‌లో మట్టినింపుకుంటూ తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే వ్యవసాయ భూములకు కూలీల ద్వారా తాము మట్టి తరలించుకుంటున్నామంటూ జవాబు ఇస్తారు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ కానీ పట్టించుకోక పోగా ఈ వ్యవహారాన్ని చోద్యంగా చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ ధనంపై హైటెక్ మోసాలు చేస్తున్న మాఫియాలపై ప్రత్యేక నిఘా ఉంచి, చెలరేగిపోతున్న మట్టి మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


మాట్లాడుతున్న న్యాయవాది ఇసకల సాయిప్రసాద్

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకలసాయి ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, తలకు గాయాలు వంటి వాటిని రక్షించు కోవచ్చన్నారు. అలా బైక్‌లపై వెళ్లే వారు హెల్మెట్ ధరించాలని లేనియెడల జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, న్యాయవాది కె.చంద్రశేఖర్ రెడ్డి, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

నేడు జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కలిగిరి



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ప్రారంభం జరుగనుందని మండల అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జులై 18 నుండి 28 వరకు 10 రోజులు పాటు నిర్వహించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని తెలిపారు. మూడు నెలల క్రితమే క్రియాశీలక పార్టీ సభ్యుల సభ్యత్వం గడువు ముగిసినప్పటికీ ఎన్నికల సమయం కావడంతో పార్టీ శ్రేణులకు గందరగోళం కలిగించకూడదని భావించి మూడు నెలలపాటు వర్తించే రెన్యువల్ రుసుము పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తనసొంత నిధులతో చెల్లించారన్నారు. ఈ సంవత్సరానికి సంబంధించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం 18 నుండి మళ్లీ ప్రారంభించడం జరుగుతుందని, జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50వేల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బండారు సుబ్బారావు, ఆరిమల్ల మల్లికార్జున్, కోసూరి సురేష్, సునీల్, రాజ్‌కుమార్, నిశంకర, సంతోష్, షేక్ కరీం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : జనసేన పార్టీ నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు రసూల్ పఠాన్ బుధవారం తెలిపారు. పది రోజులపాటు 28వ తేదీ వరకు సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కచ్చితంగా కార్యకర్తలు వారి కుటుంబాలకు భరోసా కల్పించే ఉద్దేశంతో పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తనతోపాటు వలంటీర్లుగా వల్లపుశెట్టి సభాపతి, మేడిద వెంకట్ (ఇంజనీర్) గొల్లపల్లి వెంకట లక్ష్మయ్య చేయునున్నారు. ఈ సభ్యత నమోదును ప్రతిఒక్క జనసేన కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు రూ.5లక్షల జీవితబీమా, రూ.50వేల ప్రమాద బీమా లభిస్తుందన్నారు.

యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ముస్లిముల పవిత్ర పండగ మొహర్రం సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నెల్లూరు రొట్టెల పండగకు వచ్చే భక్తులు అక్కడనుండి ఎఎస్‌పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ అమ్మాజాన్ఃల దర్గాను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో మంగళవారం నుంచి దర్గా వద్దకు భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్ దర్గా వద్ద భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్గా వద్ద బార్కెట్లు ఏర్పాటు భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా షామియానుల ఏర్పాటు అలాగే వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం చల్లటి తాగునీరు వసతి శానిటేషన్ పరిశుభ్రంగా ఉంచి భక్తుల కావాల్సిన అవసరాల పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బంది నియమించి అన్ని సిద్ధం చేశారు. అలాగే దర్గా వద్దకు వచ్చే భక్తులకు సంరక్షణగా ఎఎస్‌పేట ఎస్ఐ కె.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గా వద్ద ప్రత్యేక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈరోజు దర్గా వద్ద భక్తులకు అందుతున్న ఏర్పాట్ల పరిశీలనకు దర్గా వద్దకు ఎఎస్‌పేట తహశీల్దారు కె.రవికుమార్, ఎస్‌కె కె.ప్రసాద్ రెడ్డి, ఎఎస్ఐ సయ్యద్ నజీర్ పరిశీలించారు. కార్యక్రమంలో దర్గా సిబ్బంది కూడా వీరివెంట పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో నెలకొన్న సమస్యలపై స్పందించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం నాయకులు బుధవారం ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిని కలిసి కోరారు. ఆ మేరకు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ముఖ్యమైన కొన్ని ప్రజా సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. ముఖ్యంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాలలో నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇప్పించాలని టిడ్కో ఇళ్ల అన్నింటినీ లబ్ధిదారులకు ఇప్పించి, అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరి ష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కాలేరు గుంట దగ్గర నివాసముంటున్న సుమారు 50 కుటుంబాల గిరిజన కాలనీలు పాతబడి, ప్రమాద స్థితిలో ఉన్నాయని అక్కడ కొత్తగా నిర్మాణాలు చేపట్టి, గిరిజనులకు ఇవ్వాలని కోరారు. పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తీర్చాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. వెంగయ్యగారిపాలెంకు తాగునీరు అందించాలన్నారు. పట్టణం చుట్టుపక్కల ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు, గుంతలు, పంట కాలువలు, ప్రభుత్వం వారు


సమస్యల పరిష్కారానికి ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

స్వాధీనం చేసుకొనేట్లు చర్యలు చేపట్టాలన్నారు. మందులే చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. నాసిరకంగా నిర్మాణాలు జరిగిన జగనన్న ఇళ్లపై ఉన్నత అధికారులతో విచారణ జరిపి అక్కడ జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని, పెద్ద పవని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు ప్రతిరోజు శుభ్రత కలిగిన తాగునీరు అందించాలని కోరారు. పట్టణ విస్తరణ మేరకు పారిశుధ్య కార్మికులను పెంచాలన్నారు. డ్రైవ్ కార్మికులను అవుట్‌సోర్సింగ్‌లోకి చేర్చేందుకు కృషి చేయాలని కోరారు. ఇంకా మరికొన్ని సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొని పోయమన్నారు. ఎంఎల్ఎ కృష్ణారెడ్డి స్పందిస్తూ తామిచ్చిన సమస్యల పరిష్కా రానికి దశలవారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యల పరిష్కారంలో తమ సహాయమూ అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.తిరుపాలు, బి.కృష్ణయ్య, కె.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

కొండకింద పల్లెల్లో నెలకొన్న సమస్యలపై స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారించాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బిజ్జంపల్లిలో కొండ కిందపల్లెల ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ అసంపూర్తిగా దర్శనమిస్తున్న బండగానిపల్లి ఘాట్ రోడ్డును జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌తో కలిసి సందర్శించి సార్వత్రికమైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ఈ గ్రామాలకు ఈ మార్గం రవాణా సౌకర్యం దగ్గరగా ఉంటుందని అన్నారు. వ్యవసాయానికి పగటి పూట ఉదయం 7 నుంచి 8 వరకు విద్యుత్ సరఫరా వేళలు సమయం మార్చి సరఫరా చేయాలన్నారు.


నినాదాలు చేస్తున్న కాకు వెంకటయ్య

ఆర్‌టిసి డిఎం పల్లె ప్రాంతాలను సందర్శించి విద్యార్థులకు, గ్రామస్తులకు అనుకూలంగా ఉండేలా ఆర్‌టిసి పల్లెవెలుగులను నడపాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిపై కుక్కల దాడి

ప్రజాశక్తి-కొడవలూరు : ఆరుబయట ఉన్న పసిబిడ్డపై రెండు కుక్కలు దాడి చేసి గాయ పరిచిన సంఘటన మండలంలోని చెల్లాయపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. చికిత్స కోసం వెంటనే కోవూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


గాయపడిన చిన్నారి

ఘనంగా తొలి ఏకాదశి పండుగ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.



ఏకలవ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కోవూరు

ఎరుకల జాతి మూలపురుషుడు ఏకలవ్య అని, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ్ల శివ (ఎరుకల శివ) అన్నారు. కోవూరు టౌన్ స్టాబీడి కాలనీలో బండి బుజ్జయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకలవ్యుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆదికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఆదివాసి ఎరుకల విద్యార్థుల భవిష్యత్ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎరుకల జాతి సమస్యలపై నిరంతరం స్పందించి ప్రతీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించుకొని సంక్షేమ పథకాలు ప్రతి ఎరుకల కుటుంబానికి అందేలా కమిటీ పని చేస్తుందన్నారు. మహాభారతంలో ఏకలవ్యుని చరిత్ర అరుదైనదని తెలిపారు. ధర్మానికి కట్టుబడి ఉండి నీతి, నిజాయితీ, నమ్మకానికి మరోపేరు ఏకలవ్యుడనీ తెలియజేశారు. ఏకలవ్యుని చరిత్రని ఆదర్శంగా తీసుకొని నీతి నిజాయితీకి మార్గదర్శకంగా సమాజంలో ఎదగాలని ఆదివాసులకు విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. ఏకలవ్య గురువైన ద్రోణాచార్య మాటకు కట్టుబడి తన బొటనవేలుని సమర్పించి తన విల్లు విద్యకు నాంది పలికిన గొప్ప చరిత్రకారుడని తెలిపారు. కార్యక్రమంలో కట్టా చిరంజీవి, వెంకటేష్, సుబ్బరాయుడు, మస్తానయ్య, మల్లికార్జున నరసయ్య, రాజా, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రవక్త మనమడు హజరత్ ఇమామే హుస్సేన్ ఇస్లాం పునరుజ్జీవనం కోసం చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ చేసుకునే మొహర్రం పండుగను ముస్లిం సోదరులు ఉదయగిరిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఖురాన్ పఠించి, తీర్థ ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మిఠాయిగిరి అహ్మద్, ఉస్మాన్ అలీ, నజీర్, ఫరుద్దీన్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.


వరికుంటపాడులో వరుస చోరీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో మంగళవారం అర్ధరాత్రి వరుస చోరీలు జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలో పలు ఇళ్లల్లో నగదు ఒక బైకు, నాగారపమ్మ ఆలయంలో హుండీని పగలగొట్టి నగదు తీసుకెళ్లినట్టు సమాచారం అందిందన్నారు. సమాచారం మేరకు ఆయా ప్రాంతాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మండలంలో వరుస చోరీలు జరగడంతో ప్రజలు భయం తోలుకు గురవుతున్నారు.

మెట్టెం మాధవ కూలర్ మీద ఉన్న మొబైల్, రజక స్ట్రీట్‌లో ఉన్న యాదగిరి మల్లికార్జున ఇంటి ముందు ఉన్న బైకు, మెట్టెం కొండయ్య గోడకు తగిలించిన షర్ట్ జేబులో ఉన్న రూ.4వేల నగదు చోరీ, ఆంద్రావారిపల్లిలో ఆంద్రా లక్ష్మిరెడ్డి జేబులో ఉన్న రూ.20 వేలు నగదు చోరీలతో గ్రామస్తులు హడలిపోతున్నారు.


ఆలయంలో చోరీ ఘటనను విచారిస్తున్న పోలీసు


కోటా వెంకట నరసింహ ప్రమాణం చేస్తున్న దృశ్యం

కోట వెంకటనరసింహ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-కందుకూరు

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కందుకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన అధ్యక్షులుగా బుధవారం కోట వెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇనుమూరి నరసింహం, పాలక మండల సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి నూతన అధ్యక్షులు కోట వెంకట నరసింహం, గౌరవాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, గౌరవ ప్రధాన కార్యదర్శి నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఆలయ పాలకమండలి సభ్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. నూతన అధ్యక్షులు కోట వెంకట నరసింహంకు పూర్వపు అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు ఆలయ బాధ్యతలను అప్పగించారు. అమ్మవారి ఎదుట నూతన కమిటీతో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ తన్నీరు మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమ్మవారి ఆలయాన్ని అందరి సహాయ సహకారంతో తన శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తానని ఆలయ అధ్యక్షులు కోట నరసింహం, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారికి బంగారు చీర చేయిస్తానని నూతన అధ్యక్షులు తెలిపారు. పూర్వ ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు చేసిన సేవలను గుర్తించి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షులు కోట నరసింహంను ఆర్య వైశ్యులు, నరసింహ మిత్రబృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, తాతా లక్ష్మీనారాయణ, కోటా కిషోర్, గుర్రం అల్లూరయ్య, లైఫ్ స్టైల్ చిట్టి, కొణిజేటి రవి బ్రదర్స్, రవ్వా శ్రీనివాసులు, నగర ఆర్యవైశ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలకు సముచిత స్థానం కల్పిస్తాం..

ప్రజాశక్తి-కావలి

మహిళలకు పార్టీ పదవుల్లో, ఇతర పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో టిడిపి మహిళా విభాగ సభ్యులు, పార్టీ కోసం కష్టపడిన మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తాను ఎంఎల్ఎగా గెలవడం కోసం కృషి చేసిన ప్రతిఒక్క మహిళకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉండి కాపాడుకుంటానని తెలిపారు. వారి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడుస్తుందని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతానని తెలియజేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, మలిశెట్టి విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు, టిడిపి విభాగాల మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

'బ్లెస్సెడ్ హోమ్ ఫర్ నీడ్ పీపుల్' ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

"మీ కోసం" స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో బుధవారం కావలి కచ్చేరిమిట్టలో "బ్లెస్డ్ హోమ్ ఫర్ నీడ్ పీపుల్" స్థాపించారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యేసుబాబు మాట్లాడుతూ బ్లెస్డ్ హోమ్ స్థాపించడం, దాని ద్వారా పేద పిల్లలను చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడం చాలా సంతోషకరమన్నారు. దేవుని ఆశీస్సులు దిలీప్ కుమార్‌కు ఉండాలని మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ బాగా అభివృద్ధి చెందాలని ఈ హోమ్‌లో పిల్లలందరూ మంచి భవిష్యత్తులో ఉండాలని ఆశించారు. అలాగే దైవజనులు మాట్లాడుతూ బ్లెస్డ్ హోమ్‌లో ఉన్న పేద పిల్లలు క్రమశిక్షణతో చక్కగా చదివి మీకోసం సంస్థకి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో దేవదానం, చంద్రశేఖర్, రోశయ్య, పొట్లపాటి థామస్, పాడేటి థామస్, సునీల్ కుమార్, ఎం.ఎ.రవికుమార్, మారుతి రామారావు, నసీర్, బోయజ్, సంజీవులు, సిస్టర్ గౌరీడేనియల్ బాబ్జి, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

మొహర్రం వేడుకల్లో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరు శివాలయం వీధిలోని పీర్ల చావిడిలో నిర్వహించిన మొహర్రం కార్యక్రమంలో బుధవారం కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు ఎంఎల్ఎకు ఘనస్వాగతం పలికారు. పీర్ల చావిడిలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎంఎలఎ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, బొట్లగుంట శ్రీహరినాయుడు, లింగం మాల్యాద్రి, బిట్రగుంట వెంకట్రావు, భోగ్యం కిషోర్‌రెడ్డి, మందా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.